
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# నన్నయ కవిత్వం

డాక్టర్ ఎన్. సూర్యకాంతి
అసోసియేట్ ప్రొఫెసర్
కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కామర్స్ సైన్సెస్

11వ శతాబ్దానికి చెందిన నన్నయ రాజరాజ నరేంద్రుని ఆస్థాన కవి. ఈయనకు ఆదికవి. నాగమశాసనుడు అనే బిరుదులున్నాయి. ఆంధ్ర సాహిత్యాన్ని సృష్టించినందున వాగనుశాసనుడిగా, తెలుగులో తొలి మహాకావ్య రచనకు శ్రీకారం చుట్టినందున ఆదికవిగా కీర్తినొందాడు. (రామరాజ భూషణుడు ఈయనను 'వాగమశాసనుడి'గా కీర్తించగా, మారన 'ఆంధ్ర కవితా గురుడిగా' కీర్తించాడు).

**నన్నయ ప్రత్యేకతలు :** నన్నయకు పూర్వం తెలుగులో మహాకావ్య రచన లేదు. సంస్కృత మహాభారతం వేదాలతో సమానంగా మన్ననలందుకొంది. దానికే 'పంచమవేదం'గా పేరు. భారతంలోని 'భగవద్గీత' అతి పవిత్రమైన భాగం. దేవ భాష అయిన సంస్కృతంలోని పంచమ వేదాన్ని అప్పటికి ప్రామాణికత లేని తెలుగులోకి అనువదించడం నన్నయ చేసిన సాహసం. ఆ అనువాదాన్ని కేవలం మక్కికిమక్కిగా కాకుండా అక్షరరమ్యతతో, ప్రసన్నకథాకవితార్థయుక్తితో వ్యాసమహాముని భావనలతో సరిపోయేట్టుగా రచించడం నన్నయ సాధించిన ఘనత. 'శ్రీవాణీగిరిజాశ్చిరాయదధతో...' అంటూ, సంస్కృత శ్లోకంతో తెలుగు మహాభారతాన్ని ప్రారంభించిన నన్నయ సంస్కృత భారతంతో బాటుగా సంస్కృత పదాలనూ తెలుగులో ప్రవేశపెట్టిభావ సంపదతో బాటుగా భాషా సంపదనూ తెలుగు భాషకందించాడు. అలాగే సంస్కృతంలోఅంతగా ప్రాచుర్యం లేని ఉత్పలమాల, చంపకమాల, మత్తేభం, శార్దూలం లాంటి వృత్తాలను తెలుగులో చక్కగా ఉపయోగించుకొని తెలుగు పద్యానికి జీవం పోశాడు. నన్నయ కాలంలోనూ, నన్నయకు పూర్వంలోనూ భారతాన్ని కన్నడ భాషలోకి అనువదించినా, ఆ అనువాదాలు జైనమత రాజుల పరంగానే భారతాన్ని వ్యాఖ్యానించాయితప్పితే,వైదికమత సారాన్ని అందించలేదు. నన్నయ దీనికి భిన్నంగా వ్యాసమహర్షిని అనుకరిస్తూ ఆంధ్రీకరించాడు.

నన్నయ తన కావ్యానికి ప్రారంభంగా 'అవతారిక'ను రచించాడు. ఇది ఒక రకంగా పీఠిక లాంటిది. ఇది ప్రథమపురుషలో ఉంది. దీని ద్వారా నన్నయ వ్యక్తిత్వమే కాకుండా, నారాయణభట్టు సహాయమూ, రాజరాజు వ్యక్తిత్వమూ తెలుస్తున్నాయి.

**అవతారిక – విశేషాలు :** అవతారిక అంటే 'ముందు మాట' లేదా 'పీఠిక'. ఇది కావ్య రచనకు సంబంధించిన ఉపోద్ఘాతం లాంటిది. కవిత్వాన్ని రాయడానికి గల కారణాలను, కావ్యనికి సంబంధించిన ఇతర అంశాలూ అవతారికలో చోటు చేసుకొంటాయి. ఇది నాటకాల్లో 'నాంది' లాంటిది. 'నాంది'లో ఉండే ఆశీర్నమస్క్రియా వస్తు నిర్దేశాలు ఇందులో కూడా ఉంటాయి. తెలుగులో మహాకావ్య రచనకే కాకుండా అవతారికా రచనకు కూడా ఆద్యుడు నన్నయభట్టే

**నన్నయ :**

"శ్రీవాణీ గిరిజాశ్చిరాయ ధధతో వక్షోముఖాఙ్గేషుయే
లోకానాం స్థితి మానహస్త్య విహితాం స్త్రీ పుంసయోగోద్భవాంతే వేద్రత్రయ మూర్తయ స్త్రి పురుషాస్సంపూజితా వస్సురై
ర్భూయాసుః పురుషోత్తమామ్బుజ భవశ్రీ కన్ధరాయశ్రేయసే"

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

అంటూ సంస్కృత శ్లోకంతో కావ్య రచననారంభించాడు.
సంస్కృతశ్లోకంతో కావ్యారంభం చేయటం,
శ్రీకారంతో కావ్యాన్ని ప్రారంభించడం,
త్రిమూర్తులను శ్లోకంలో కీర్తించడం, ఇందులోని ప్రత్యేకతలు.
మంగళశ్లోకం 'మగణం'తో మొదలైతే కావ్యం కలకాలం జీవిస్తుందని ఛందశ్శాస్త్రం తెలుపుతుంది. ఈ భావనను నన్నయ గౌరవించాడు.
అతడు, ఆమె మొదలైనవి ప్రథమ పురుషకు చెందిన పదాలు. ఎదుటి వారి పనిని గురించి తెలిపేటప్పుడు – 'అతడు చేశాడు – చేసింది' అంటూ చేసిన పనిని ప్రథమ పురుషలో తెలుపుతాం. అయితే నన్నయ మహాభారతాన్ని తానేస్వయంగా తెలుగు చేస్తూ కూడా – "తెనుంగునన్ మహాభారత సంహితా రచనబంధురుడయ్యె జగద్ధితంబుగన్" అంటూ తెలుపుకొన్నాడు. (ఇదే మర్యాదను పోతన్న కూడా పాటించాడు – "బమ్మెర పోతరాజొకడు భాగవతంబు జగద్ధితంబుగన్). ఇది మరో విశేషం.
అవతారికలో నన్నయ కవితా రచనతోబాటుగా నన్నయ. రారాజుల వ్యక్తిత్వాలు. భారత రచనానిర్భావానికి దారి తీసిన పరిస్థితులు, నారాయణభట్టు సహాయం, నన్నయ కవితా లక్షణాలకు సంబంధించిన విశేషాలు చోటు చేసుకున్నాయి.
రాజ రాజుది చంద్ర వంశం, భారత వీరులదీ చంద్ర వంశమే.
తెలుగులో మహాభారత రచనకు ముందే కన్నడంలో కన్నడ కవులు తమ ఇష్టానుసారంగా మహా భారతాన్ని మార్పులు చేస్తూ, సమకాలీన రాజులతో మహా భారత వీరుల కథలను ముడి పెడుతూ రచనలను సాగించారు. అలాగే తెలుగు నేలలో వైదిక ధర్మాన్ని ధిక్కరించారు. తన వంశీయులైన భారత వీరుల కథలను వినడం కోసం, భారతాన్ని మూల మహాభారత స్ఫూర్తి లోపించకుండా ఉండేలా – వైదిక ధర్మం సుప్రతిష్ఠితమయ్యేందుకు రాజ రాజు భారత రచనను ఆశించాడు.
ఇందుకు, "తనకుల బ్రాహ్మణుడు. అనురక్తుడు, అవిరళ జపహోమ తత్పరుడు, నానా పురాణ విజ్ఞాన నిరతుడు, నిత్య సత్యవచనుడు, దేవగురు సమానుడైన నన్నయను అందుకు సమర్థుడిగా ఎంచుకొన్నాడు.
అయితే నన్నయకు భారతాన్ని ఆంధ్రీకరించడం ఎంత కష్టమో తెలుసు.
"నక్షత్రాల్ని లెక్కించడం, సర్వవేద శాస్త్రాల సారాన్ని గ్రహించడం, బుద్ధి అనే బాహువులతో భారత భారతీ సముద్రాన్ని ఈదడం – బ్రహ్మకైనా సాధ్యం కాని పని" అని పేర్కొన్నాడు.
సత్స భాంతర సీమల్లోని పండితులను మెప్పిస్తూ – నారాయణభట్టు సహాయం చేత భారతాన్ని తెలుగు చేస్తానని తెలుపుకొన్నాడు.
భారతం కేవలం ఇతిహాసమే కాదు. ఎన్ని కోణాల నుండి చూస్తే అన్ని కోణాల నుండివివిధ రకాలుగా కనిపించే మహాగ్రంథం.

"ధర్మ శాస్త్రజ్ఞులు ధర్మశాస్త్రంబని
యాధ్యాత్మ విదులు వేదాంతమనియు,
నీతి విచక్షణుల్ నీతిశాస్త్రంబని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

కవివృషభుల్ మహా కావ్యమనియు
లాక్షణికులు సర్వలక్ష్మ సంగ్రహమని
యైతిహాసికులితిహాసమనియు
పరమ పౌరాణికుల్ బహుపురాన సముచ్చ
యంబని మహిగొని యాడుచుండ
వివిధ వేదతత్త్వ వేది వేదవ్యాసు
డాదిముని పరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు విశ్వజనీనమై
పరగుచుండ జేసి భారతంబు”.

అలాంటి భారతాన్ని తెలుగు చేశాడు నన్నయ –

**నన్నయ రచనలు :** నన్నయ, ఆంధ్రమహాభారతంలోని ఆది, సభాపర్వాలను పూర్తిగాను, ఆరణ్య పర్వములోని 142 పద్యాలను రచించాడు.

ఉదంకోపాఖ్యానము, శకుంతలోపాఖ్యానము, నలోపాఖ్యానము, సౌగంధికాసహరణము, రురుప్రమద్వరల కథలు ఇందులో కొన్ని.

ఇంతేకాకుండా చాముండికా విలాసం అనే మూడు ఆశ్వాసాలు గల 120 పదాల గ్రంథాన్ని ఇంద్రవిజయమనే కావ్యాన్ని, ఆంధ్రశబ్దచింతామణి అనే తెలుగు వ్యాకరణ గ్రంథాన్ని (ఇది తెలుగు వ్యాకరణ గ్రంథమే అయినా, సంస్కృతంలో ఉంది) రచించాడని చెబుతారు. అయితే ఈ విషయంపై ఏకాభిప్రాయం లేదు.

**నన్నయ కవితా గుణాలు :** నన్నయ కవిత్వం సర్వ సులక్షణ సుసంపన్నం. అయినా అతనికే ప్రత్యేకమైన కొన్ని కవితా లక్షణాలున్నాయి.

**1. ప్రసన్న కథా కవితార్థయుక్తి :** చదువగానే సులభంగా అర్థమవుతూ, మళ్ళీ మళ్ళీ చదవాలనిపించడమే ప్రసన్న కథా కవితార్తయుక్తి. సంస్కృత మహాభారతం కంటటే తెలుగు మహాభారత రచన సాఫిగా సాగిపోవడానికి ఇదొక కారణం.

**2. అక్షరరమ్యత :** ప్రసన్న కథాకవితార్థ యుక్తిని అర్థం చేసుకోవడానికి పాండిత్యం కావాలి. అలా కాకుండా, పాండిత్యంతో అవసరం లేకుండా పండితులు కాని వారిని కూడా ఆకర్షించేది అక్షరరమ్యత. పదాల కూర్పువల్ల కలిగే నాదమాధుర్యమే అక్షర రమ్యత. ఇదే నన్నయ కవిత్వం లోనిమాధుర్యానికి మూల బిందువు. ఈ అక్షర రమ్యత వల్లే కఠినమైన సంస్కృత సమాసాలు కూడా తెలుగు సొగసులను సంతకించుకొన్నవి.

**అక్షర రమ్యత :** పోతన గారిలో పతాకస్థాయికి చేరుకున్న అక్షర రమ్యతకు మూల బిందువు నన్నయ.

“ధేయుండవు. సకలలోక
స్థేయుండవు, నమ్రులకు విధేయుడవు, వయో
సాయజ్ఞుడ విజ్ఞగముల
‘నీయెరుగని యవియువగలవె నీరజనాభా’ లాంటి ఎన్నో సుకుమారమైన పదాల పద్యాలు నన్నయ భారతంలో ఉన్నాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

"పద్యంలో ఏదైనా ఒక మాట ఎలా వాడితే అటువంటిదే దానికి పక్కన వాడి మనస్సుకు ఉల్లాసం కలిగించడం నన్నయగారు తరచు ప్రయోగించే సాధారణ శిల్పం".

ఇందుకు ఉదాహరణలు.

1. 'దుర్గమార్థ జలగౌరవ భారత భారతీ సముద్రము"
2. భారత భారతీ శుభ గభస్తి చయంబులజేసి
3. కృష్ణాజిన వస్త్రువస్త్ర విషయాప్త విషాదు నిషాదు జూచి
4. మదమాతంగ కురంగ కాంచన లసన్మాణిక్య గాణిక్య సంపదలలోలిన్ గొనివచ్చి.
5. కురువృద్ధుల్ గురువృద్ధ బాంధవులనే కుల్ సూచుచుండన్ అక్షర రమ్యతకు ప్రధానమైంది నాదసౌష్టవం. ఇది నన్నయ గారి పద్యాలకు చిరునామా. నన్నయ గారి నాగస్తుతిని చూస్తే ఈ విషయం తెలుస్తుంది.

"బహువన పాదపాబ్ధికుల పర్వత పూర్ణ సరస్సరస్వతీ
సహిత మహామహీధర మజస్రసహస్ర ఫణాలిదాల్చి దు
స్సహతర మూర్తికిన్ జలధిశాయికి బాయకశయ్యయైనయ
య్యహిపతి దుష్కృతాంతకుడనంతుడు మాకు ప్రసన్నుడయ్యెడున్".

నన్నయగారి సముద్ర వర్ణన కూడా సముద్రపు అలల్ని సాక్షాత్కరింపచేస్తుంది.

"వివిధోత్తుగ తరంగ ఘట్టిత చలద్వేలా వనైలావలీ
లవలీలుంగ లవంగ సంగత లతా లాస్యంబు లీక్షించుచున్".

భావం తెలిసిన తర్వాతే కాదు – తెలియక ముందు కూడా తల ఊపించేలా చేయడం నన్నయ అక్షర రమ్యత.

3. నానారుచిరార్థ సూక్తినిధిత్వం : సూక్తి అంటే వైచిత్రి లేదా ఒక విషయాన్ని ఇతరుల కంటే వైవిధ్య భరితంగా చెప్పగలగడం. విషయాన్ని ఉన్నదున్నట్టు చెబితే వ్యాఖ్యాత అవుతాడు. అందంగా చెప్పినవాడే కవి అవుతాడు. అలా ఒక విషయాన్ని విసుగు తెప్పించకుండా, అందంగాచెప్పగలగడం నన్నయలోని మరో విశిష్టత. ఎన్నో రుచిరమైక లేదా అందమైన అర్థాలు గలసూక్తులకు నిధిలా భాసించడం నానారుచిరార్థ సూక్తి నిధిత్వం. ఇదే నన్నయను మహాకవిని చేసింది.

**నానారుచితార్థ సూక్తినిధిత్వం :** ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గారి 'అభిప్రాయం ప్రకారం– "సూక్తియనగా రుచికరమైన చమత్కార యుక్తమైన కూర్పు. ఈ చమత్కారము ఒక్కొక్క పదమునందు, పదబంధమునందు, సమాసమునందు, కారకమునందు, వాక్యమునందుబహుభంగుల చూడవచ్చు".

నన్నయ రచనలో మృదుమధురమైన అర్థ సూక్తులెన్నో ఉన్నాయి. నన్నయ సూక్తులకొక ప్రత్యేకతఉంది. కథలో ఒక నీతిని గాని, ధర్మాన్ని గానీ బోధించాల్సి వచ్చినపుడు దాన్నొక ప్రత్యేకమయిన పద్యంలో చెప్పడం ఈయన ప్రత్యేకత.

ఇది వివిధ విధాలు :

**1. లౌకిక నీతి ప్రబోధకాలు :**

"క్షమలేని తపసి తపమును, ప్రబత్తుసంపదయు ధర్మబాహ్య ప్రభురాజ్యము భిన్న

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

కుంభమునతో, యములట్టుల యధ్రువంబులగునిని యెల్లన్". (క్షమా గుణములేని తాపసి తపస్సు, ప్రమత్తుని సంపద, ధర్మ బాహ్యుడైన రాజు రాజ్యము పగిలిపోయిన కుండలోని నీటిలా నిలువదు).

**2. ఆధ్యాత్మిక ధర్మ ప్రబోధకాలు :**

"మతి దలపగ సంసారం బతి చంచల
మెండ మావులట్టుల సంప
త్ప్రతతులిల క్షణకంబులు
గత కాలము మేలు వచ్చు కాలముకంటెన్".

పాండురాజు మరణానంతరం వ్యాసుడు సత్యవతితో ఈ మాటలు అంటాడు.

**3. రాజనీతి ప్రబోధకాలు :**

"జనసాలుడు మృదుకర్మం
బునవైనను క్రూరకర్మమునైనను నే
ర్పున నుద్ధరించునది ద
న్నుపాయత బొంది చేయునది ధర్మంబుల్".

సౌబలుని మంత్రి అయిన కణికుడు దుర్యోధనునకు రాజనీతిని బోధించే సందర్భంలోనిది.

**4. లోకజ్ఞత సూచకాలు :**

"ఎంత శాంతులయ్యు నెంత జితేంద్రియులయ్యు కడు వివిక్తమయిన చోట
సతుల గోష్ఠి చిత్త చలన మొందుదు రెండు కాము శక్తి నోర్వగలరెజను".

పరాశరుడు సత్యవతిని చూసి కామ పరవశుడైన సందర్భంలోనిది.

**5. శాస్త్ర వైదుష్య నిరూపకాలు :** "అబ్దాలాడడం తప్పే, అయితే కొన్ని సందర్భాల్లో దీనికి మినహింపు ఉంది" అంటూ శర్మిష్ఠ యయాతికి చెప్పే సందర్భంలో
చను బొంకగ: ప్రాణాత్యయ మున, సర్వధానాపహరణమున, వధగాన
చ్చిన, నిస్సార్థనమున, వధూ జన సంగమమున, వివాహ సమయములందున్"
"సుతజల పూరితంబుగలు నూతులు నూరిటికంటె.."
లాంటి పద్యం కూడా ఇలాంటిదే.

ఈ మూడు సుగుణాలను నన్నయ ఒక అందమైన పద్యంలో అందించాడు. (చేయగలిగితే సారమతింగవీంద్రులు ప్రసన్నకథాకవితార్థయుక్తిలో నారసి మేలునా నితరులక్షర రమ్యత నాదరింప నా నా రుచిరార్థ సూక్తినిధి నన్నయ భట్టు తెనుంగునన్ మహా భారత సంహితారచన బంధురుడయ్యె జగద్ధితంబుగన్!

**నన్నయ భారత రచన – కొన్ని ముఖ్యాంశాలు**

రాజరాజు చంద్రవంశీయుడు. కౌరవపాండవులూ చంద్రవంశీయులే. అంతేకాకుండా రాజరాజు కాలం నాటికి మహాభారత రచనను జైనకవులు తమకిష్టం వచ్చిన రీతిలో రాసుకున్నారు. తమ పూర్వీకులపై ఉండే అభిమానం వల్ల. మహాభారతాన్ని వైదికమతానుసారంగా రచించుకోవాలనే తపనవల్ల రాజరాజు నన్నయను భారతరచనకు పురికొల్పాడు. జైనకవులు తీరు మారుచేసినందువల్లే వాటిని నన్నయ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(4), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

‘గాసటబీసటకథలు’గా పేర్కొన్నాడు.

నన్నయ తెలుగులో కవిత్వానికీ, అనువాద కవిత్వానికీ ఆదికవి.

నన్నయ అవతారిక (పీఠి) రచనను తెలుగులో ప్రవేశపెట్టారు. దీనిని తానే రాసినా, ఇంకెవరో తన గురించి రాసినట్టుగా, ప్రథమ పురుషలో రాశాడు.

**ఉదా :** ‘నన్నయభట్టు తెనుంగునన్ మహాభారత సంహితా రచన బంధురుడయ్యె జగద్ధితంబుగన్’.

మహాభారత యుద్ధంలో కృష్ణుడు అర్జునునికి సహాయపడినట్టుగానే నన్నయ మహాభారత రచనకు నారాయణ భట్టు సహకరించాడు.